తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం
25 ఫిబ్రవరి 2025
పేజీలు : 8

# విద్యార్థిగా మారిన కలెక్టర్

## ●విద్యార్థులతోపాటు పాఠాలు విన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెనుబల్లి ఫిబ్రవరి -24 ( జనంసాక్షి):**
పెనుబల్లిమండలం టేకులపల్లిగ్రామంలో పర్యటించి తెలంగాణ మోడల్ పాఠశాల, కళాశాలను తనిఖీచేశారు. 10వ తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని, ఉపాధ్యాయిని బోధిస్తున్న తీరును పరిశీలించారు, ఉపాధ్యాయుడిలా 10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సోషల్ స్టడీస్ క్లాస్ ను బోధించారు,బెంగాల్ విభజన, ఇండియా మ్యాప్, వాతావరణం వంటి పలు అంశాలను కలెక్టర్, చాక్ పీస్ తో బోర్డుపై బొమ్మలు వేస్తూ విద్యార్థులకు కూలంకషంగా వివరించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకోవాలని, వాటి సాధన దిశగా నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు,రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు, మనం వెనుకబడి ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు,తరగతి గదిలో బాగా చదివే పిల్లలు కొంత వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని, ఇతరులకు మనం ఒక అంశాన్ని బోధిస్తే ఆ అంశం మనకు బాగా గుర్తుంటుందని అన్నారు,రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు,ప్రతి రోజు ఉదయం సమయమ లేచి చదువు కోవాలని అన్నారు,పెట్రోల్ లేకుండా కారు నడవడం ఎలా సాధ్యం కాదో, అదేవిధంగా ఖాళీ కడుపులతో ఉంటే చదువు మెదడుకు ఎక్కదని, విద్యార్థులు తప్పనిసరిగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని అన్నారు, జీవితంలో ఎదురు దెబ్బలు సహజమని, అట్టి పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యం దిశగా కృషి చేసిన వారే విజయం సాధిస్తారని కలెక్టర్ తెలిపారు, అనంతరం పాఠశాలలో టాయిలెట్స్ ఎలా ఉంటున్నాయి, రెగ్యులర్ గా క్లీన్ చేస్తున్నారా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, స్నాక్స్ ఏం ఇస్తున్నారు మొదలగు వివరాలను కలెక్టర్ పిల్లలనుఅడిగితెలుసుకున్నారు, ఇంకా కావల్సిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, మండల విద్యాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ సుధీర్, ఎంపిడిఓ అన్నపూర్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరకు
# రైతన్నల పడిగాపులు..!

◆ బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్న ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు

◆ తనిఖీలు చేపట్టని వ్యవసాయ శాఖ యంత్రాంగం

**పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
ఉమ్మడి పి.ఏ.పల్లి మండలంలో యూరియా కొరకు రైతన్నల పరిస్థితి ఆగమాగోచర్యంగా తయారైంది. యూరియా దొరకక పోవడంతో వరి పొలంలో యూరియా సకాలంలో చల్లటానికి రైతన్నలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఫర్టిలైజర్ దుకాణం నిర్వాహకులు బ్లాక్ మార్కెట్లో యూరియా అధిక ధరకు అమ్ముతుండడంతో మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులు సోమవారం నాడు ఒక్కసారిగా ఎగబడడంతో సొసైటీ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.బ్లాక్ మార్కెట్లో ఫర్టిలైజర్ దుకాణం నిర్వాహకులు యూరియా ఒక్కో బస్తాకు సుమారుగా 350 నుండి 400 వరకు తీసుకుంటున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు బహిరంగ మార్కెట్లో యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారు.ఫర్టిలైజర్ షాపుల యందు వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు లేకపోవడంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి పెట్టి యూరియా కొరత లేకుండా చూడాలని పలువురు రైతన్నలు అధికారులను కోరుతున్నారు.



## మహాశివరాత్రి ఉత్సవాలకు
# ముస్తాబైన శివాలయాలు

### నేడే తిరునాళ్ల జాతర మహోత్సవం ప్రారంభం

కల్లూరు ఫిబ్రవరి 24( జనం సాక్షి).
ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు మేజర్ పంచాయతీ శివారు పుల్లయ్య బంజర్ గ్రామ సమీపాన గల శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (అప్పయ్య స్వామి శివాలయం) కల్లూరు పెద్ద చెరువు కట్టమీద గల శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం ,చిన్న కోరుకొండి గ్రామంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం,, కల్లూరు ఎన్ఎస్పి క్రాస్ రోడ్ లోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం, కల్లూరు టూ ఖమ్మం జాతీయ ప్రధాన రహదారి పక్కన గల కనకగిరి శివాలయం,చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని రావికంపాడు గ్రామ సమీపానగల గంగమ్మ తల్లి దేవాలయం తదితర దేవాలయాలు, ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని25నుంచి 27వతేది వరకుమూడు రోజులపాటు మిగతా2లో




# రెండు తెలుగు రాష్ట్రాల కరాటే ఛాంపియన్షిప్ పోటీలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల రాటే ఛాంపియన్షిప్ పోటీలలో సుమారుగా 300 మంది పాల్గొన్నారు. స్థానిక జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విభాగంలో సిద్ధు గోల్డ్ మెడల్, నిహాల్ గోల్డ్ మెడల్, చక్రి సిల్వర్, సతీష్ సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటీల్ పాల్గొని కరాటే ఛాంపియన్షిప్ లో మెడల్స్ సాధించిన వారిని అభినందిస్తూ.. కరాటే ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసలు అందించారు. ఈ క్రమంలో విద్యార్థుల కోచ్ మాస్టర్ బి. కిరణ్, డబ్ల్యు ఎఫ్ ఎస్ కె ఓ కొత్తగూడం అధ్యక్షులు ఛాంపియన్షిప్ సాధించిన వారిని అభినందించారు.

# ఉరి వేసుకుని గొర్రెల కాపరి మృతి



**చింతపల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
చెట్టుకు ఉరి వేసుకుని గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలం సాయిరెడ్డిగూడెం గ్రామంలోని పొలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాసరి బాలమ్మ భర్త బాయన్న, వయసు 23 సంవత్సరాలు కులము: చెంచు/%ూ%, వృత్తి: గొర్రెల కాపరి, నివాసం మొదరబండ గ్రామం, కొల్లాపూర్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా అనునామే ఇచ్చిన ఫిర్యాదు ప్రకారంగా “గత ఐదు నెలల క్రితం, ఆమె మరియు ఆమె భర్త అయినా దాసరి బాయన్న, వయసు 25 సంవత్సరాలు అను ఇద్దరు కలిసి వారి ప్రాంతానికే చెందిన వురే ఆంజనేయులు యొక్క గొర్రెలను కాయడం కొరకు చింతపల్లి మండలానికి రాగా, కుటుంబ కలహాల మూలంగా ఆమె భర్త దాసరి బాయన్న నిన్నటి రోజున అనగా తేదీ: 23-02-2025 ఆదివారం రాత్రి సమయంలో వారు ఉంటున్న సాయిరెడ్డిగూడెం గ్రామ శివారులో గల కాటేపాల మధుకర్ రెడ్డి యొక్క పత్తి పొలంలో చెట్టుకు తాడుతో ఉరివేసుకొని నేడు అనగా 24-02-2025 తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఆమె చూసినది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి యాదయ్య తెలిపారు.



# యువత స్వయం కృషితో ఎదగాలి

### ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** యువత స్వయం కృషితో ఎదగాలని కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్ లో భారత్ బైక్ బజార్ బైక్ కన్సల్టెన్సీను నూతన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదుగుతూ జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని చేసుకోవాలన్నారు.ఉద్యోగం రాలేదని ఏపని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా యువత స్వయం శక్తితో ఎదగాలన్నారు. తాము ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి చూపించాలన్నారు. జాతీయ రహదారి వెంట ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు అనంతరం భారత్ బైక్ బజాజ్ ప్రొప్రైటర్ ఎండి లతీఫ్ ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు నాయక్, మంగ్యా నాయక్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, హోండా షోరూం మేనేజర్ యుగేందర్ రెడ్డి, మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్ అండ్ మొబైల్ నిర్వాహకులు కూన భానుచందర్, రంగీల ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాకులు కరుణాకర్ గౌడ్, రాంరెడ్డి చికెన్ సెంటర్ నిర్వాహకులు వెంకటేశ్వర్లు యాదవ్, ఇస్లావత్ సురేష్ నాయక్, హబీబ్, భూతరాజు లింగం, బాబా, మురళి, అందుగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### అహ్లాదకర వాతావరణంలో విద్యార్థుల బోధన



**చిట్యాల ఫిబ్రవరి 24(జనం సాక్షి)** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు పలువురు విద్యార్థులు ముఖ్య మంత్రిగా ఎమ్మెల్యేలుగా ఉన్నత అధికారులుగా మారారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపటానికి ఉపాధ్యాయులు ఏ విధంగా చేస్తున్నారని ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకుమని , సమాజం భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని తెలియ జేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కె వి ప్రకాష్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన విధులు హోదాల మాదిరిగానే భవిష్యత్తులో



కూడా గొప్ప స్థానాలలో విద్యార్థులు ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ముఖ్యమంత్రిగా మెండే సాత్విక్, విద్యాశాఖ మంత్రిగా నారగోని నాగరాజ్,కలెక్టర్ కొత్త స్పజన,డీఈవోగా మేడి ఆకాంక్ష,ఎంఈవోగా చెరుపల్లి చందన,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోకుల సహస్ర విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషా అతుల్య అక్షయ,అనంతుల వెంకన్న,నర్రా బిక్షం రెడ్డి,శాలిని,పందిరి శ్రీలక్ష్మి,సబిత, సుచరిత,జ్యోతి,పూర్ణకళ,లావణ్య, లలిత,విజయలక్ష్మి,రెజి,సోసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సోమప్ప జాతర ఉత్సవాలు ప్రారంభం



**నేరేడుచర్ల,ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** శ్రీ సోమప్ప సోమేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం మహా శివరాత్రి జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సేవ, రజారోహణం, రుద్రహెూమం చేశారు.30 మంది పోలీస్ సిబ్బంది,35 మంది పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు జాతర కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు, చలువ పందిర్లు, అన్ని కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు, తెలిపారు.కార్యక్రమంలో, వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, డైరెక్టర్లు పెండెం సైదులు, పగిడిమర్రి సోములు, మాలోత్ బాలామణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, బెల్లంకొండ నరసింహ రావు, గ్రామ పెద్దలు రహీం, ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి అజయ్, కృష్ణారావు, సొందు అబ్బాసు,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు

# ముస్తాబైన శివాలయాలు

### నేడే తిరునాళ్ల జాతర మహెూత్సవం ప్రారంభం



నిర్వహించే జాతరకు సర్వహంగులతో ఆకర్షణీయంగా సుందరంగా ఆలయాలు ముస్తాబు అయ్యాయి.శ్రీ కాశ్మీర్ మహాదేవ క్షేత్రంలో తిరునాళ్ల జాతర సందర్భంగా జరిగే మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఎండోమెంట్ శాఖ ఆలయ మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్ , ధర్మకర్తలు,పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన పలువురు పుర ప్రముఖుల సహకారంతో కల్లూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని మౌలిక సదుపాయాలు, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నారు.జాతర సందర్భంగా కొబ్బరికాయలు ,మిఠాయి దుకాణాలు, బొమ్మల దుకాణాలు ,హెూటళ్లు నిర్వహణకు సంబంధించిన స్థలమును , మహ అన్నదాన కార్యక్రమం చేపట్టే స్థలాన్ని దోజర్ల సహాయంతో శుభ్రం చేశారు.పూర్వం కాకతీయుల కాలంలో 11వ శతాబ్దంలో నిర్మించిన శ్రీ కాశ్మీర్ మహాదేవ క్షేత్రం అత్యంత మహిమాన్వితమైనది. కాలక్రమేన శిథిలావస్థకు చేరిన శివాలయం స్థానంలో ఎండోమెంట్ శాఖ,భక్తులు, దాతల సహకారంతో ఇటీవల కొన్ని సంవత్సరాల క్రితం అత్యంత సుందరంగా ఆలయాన్ని పునర్నిర్మాణించడం జరిగింది. ఆలయం లో పడమర ముఖంగా స్పటిక లింగాకారంలో కొలువై ఉన్న పరమశివుని దర్శించుకుని మనస్ఫూర్తిగా నమస్కరించి పంచామృతాలతో అభిషేకించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లయితే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ప్రతిరోజు నిత్య దూప దీప నైవేద్యములతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం తిరునాళ్ల జాతరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాల నుంచి సుమారు 50 వేలు మంది భక్తులు ప్రతి ఏడాదిజాతరకు తరలివస్తున్నారు. ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది .జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఎండోమెంట్ శాఖ , ఆలయ కమిటీ అధ్యక్షులు మాడిశెట్టి వెంకటేష్ , డైరెక్టర్లు ఎనుముల రాము యాదవ్, తిరుమలగిరి లక్ష్మయ్య, మూకర నాగమణి ,అబ్బూరి యుగంధర్, పుల్లయ్య బంజార, పుర ప్రముఖుల , మాడిశెట్టి రామారావు, కిష్టంశెట్టి కొండలరావు, బందెల రాధాకృష్ణ, పెద్ద బోయిన నరసింహారావు, బోబోలు కృష్ణయ్య, బుర్రివీరయ్య, రాచబంటి శ్రీను, బోబోలు రమేష్, జక్కు కృష్ణయ్య, తదితరుల ఆధ్వర్యంలో, అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆలయ మేనేజర్ సోమరాజు వెంకట దుర్గాప్రసాద్ తెలిపారు .25వ తేదీ మంగళవారం తిరుణాల జాతర ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ గణపతి పూజ పుణ్యాహావాచనం అభిషేకములు తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం ఐదు గంటలకు అంకురారోహణం శివ సహస్రనామార్చన తీర్థ ప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.ఫిబ్రవరి 26తేదీ బుదవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున మూడుగంటల నుంచి శివాలయంలో పరమశివునికి సుప్రభాత సేవ, మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకాలు ప్రారంభం, రాత్రి 10 గంటలకు పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహెూత్సవం ,12 గంటలకు లింగోద్భవ సమయంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు .మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ తో పాటు పెద్ద ఎత్తున దాతల సహకారంతో సుమారు 15వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు .తిరునాళ్ల జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై డి హరిత ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా కల్లూరు పెద్ద చెరువు కట్టమీద అత్యంత మహిమతో వెలుగొందుతున్న శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయ నిర్వహ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు .శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం కు పంచలోహాంతో తయారు చేసిన ఉత్సవ మూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేయటం జరిగింది .భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించడంతోపాటు కుటుంబీకులు బంధువులు మరణించిన వారి కోసం హిందూ సాంప్రదాయ ప్రకారం శాస్త్రధర్మంగా , మై ల లు, తీర్చుకునే వారి కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు.ఈ ఏడాది కాశ్మీర మహాదేవ క్షేత్రం ఆలయ ప్రాంగణంలో ఎండోమెంట్ శాఖ భక్తుల యొక్క సహకారంతో మహాశివరాత్రి సందర్భంగా ,25,26,27 తేదీలలో మూడు రోజులపాటు జాతరలో పాల్గొనే భక్తుల ఎంటర్టైన్మెంట్ కోసం రంగులరాట్నం, డాన్స్, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు , ఎగ్జిబిషన్ జైయింట్ వీల్ తదితర కార్యక్రమా ఏర్పాటు చేసినట్టు ఆలయ మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం అనంతరం 27 తేదీ గురువారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు తదితరపూజ కార్యక్రమాల అనంతరం రాత్రి 7 గంటలకు ఆలయ సమీపానగల నాగుల చెరువులో భక్తుల కోరికమేరకు స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమం , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అలరించిన పాటల పోటీలు

- తెలుగు రాష్ట్రాల నుండి పాల్గొన్న కళాకారులు
- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి





**హుజూర్ నగర్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** పట్టణంలో టౌన్ హాల్ నందు స్పందన కళామండలి వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పాటల పోటీలలో పాల్గొనుటకు గాయని, గాయకులు స్థానిక ప్రజాభవన్ లో పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి స్పందన నాట్య కళా మండలి వారికి అభినందనలు తెలియజేస్తూ, కీర్తిశేషులు ఎస్ పి బాలసుబ్రమణ్యం వారు అందించిన పాటల రూపంలో ఎప్పటికీ సజీవంగానే ఉంటారు అని, అంతరించిపోతున్న కళ రంగాన్ని కాపాడ్డానికి నిరంతరం కృషి చేస్తున్న స్పందన నాట్యమండలి అధ్యక్షుడు కొట్టు బాబుకి, ప్రధాన కార్యదర్శి ధూళిపాల రామకృష్ణ కి, ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. స్పందన నాట్య కళామండలి అధ్వర్యంలో మహా శివరాత్రి పండగ సంధర్భంగా గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం స్తానిక ప్రజాభవన్ లో నిర్వహించిన పాటలపోటీలు ఆహుతులను అలరించాయి. ఈ పోటీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కళాకారులు గాయకులు పాల్గొని తమ ప్రావీణ్యాన్ని చాటారు. నిర్వాహకులు స్పందన నాట్య కళామండలి అద్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు మాట్లాడుతూ పాటల పోటీలలో గాయకులు 90 మంది పాల్గొన్నారని ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి కె ఎమ్ నాయుడు(వైజాగ్) రూ.10000, రెండవ బహుమతి జి. రాజ్ కుమార్ (చిలకలూరిపేట) రూ.8000 మూడవ బహుమతి రాజు (తణుకు)రూ.6000 నాల్గవ బహుమతి చేబ్రోలు శ్రీనివాసచారీ (నాగర్జున సాగర్) రూ.4000 ఎమ్ మాధవీ (విజయవాడ) ఐదవ బహుమతి రూ.2000, 5 గురికి జ్యూరీ, 10 మందికి కన్సోలేషన్ తోపాటు 12 ప్రత్యేక బహుమతులు విజేతలకు అందజేసినట్లు కొట్టు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన నాట్య కళామండలి గౌరవ అధ్యక్షులు గొట్టె రామయ్య, మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పెద్దిరెడ్డి గణేష్, కీత మల్లికార్జున్, కళాకారుడు పుల్లయ్య, గోపు చలీనమ్మ ధూళిపాళ రామక్రిష్ణ ప్రసాద్, గోపనబోయిన వేంకటేశ్వర్లు, ములకలపల్లి సీతయ్య, చిమట సైదులు, రౌత్ వేంకటేశ్వర్లు, కోలశ్రీను, చిలకరాజు లింగయ్య, నలమాధ శ్రీనివాస్, యరగాని గోపాలం కళాకారులు కళాభిమానులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కు ఆర్థిక సాయం చేయండి

## అపస్మారక స్థితిలో ఉన్న కళమ్మ

### దాతలను వేడుకుంటున్న పేద కుటుంబం



**నేరేడుచర్ల,ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన చింతపల్లి కళమ్మ ఈనెల 20న నేరేడుచర్ల నుండి మిర్యాలగూడకు బైక్ పై వెళుతుండగా జారి కింద పడిపోగా తలకు బలమైన గాయమై,తలలో రక్తం గడ్డ కట్టి కోమాలో ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడంతో వారు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.ఆర్థిక సాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తున్నారు.కూలీ పనులు చేసుకొని బ్రతికే నిరుపేద కుటుంబం వైద్య ఖర్చులు భరించే స్థితిలో లేరు. భర్త,ఇద్దరు చిన్నారులు అపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు.ఆర్థిక సాయం అందించే దాతలు ఈ నెంబర్ కు 9703173127 కామళ్ళ రామకృష్ణ ఫోన్ పే.గూగుల్ పే ద్వారా సహాయాన్ని అందించి ప్రాణాన్ని కాపాడాలని వేడుకుంటున్నారు.

# గుర్రంపోడు మండలంలో 26 మంది టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు

## ఇంఛార్జి తహసీల్దార్ ఫరీదుద్దీన్



**గుర్రంపోడు:ఫిబ్రవరి 24 (జనంసాక్షి)** వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గుర్రంపోడు మండలంలో 26 మంది ఓటర్లు ఉన్నారని ఇంచార్జీ తహశీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 18 మంది పురుషులు,8 మంది మహిళా ఓటర్లు ఉన్నారన్నారు.ఈ నెల 27న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ 199లో ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి

## టి ఎస్ యు టి ఎఫ్



**పెనుబల్లి, ఫిబ్రవరి, 24 (జనంసాక్షి):** ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ కోరారు, సోమవారం పెనుబల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతిపరులకు, అవకాశవాదులకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదని నిరూపించాలన్నారు, ఆలుగుబెల్లి నర్సిరెడ్డి మరోమారు గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని అన్నారు, నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు, నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు , నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, పండితులు, పిఈటిలు సహా వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు, తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని షేక్ రంజాన్ తెలిపారు. గత ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా యుయస్పీసి ఆధ్వర్యంలో ఉధృతంగా పోరాడామని, ఈ ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని లేకపోతే పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయనిఅన్నారు , రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ వి నాగేశ్వరరావు, టిఎస్ యుటిఎఫ్ జిల్లాకార్యదర్శి వి వి .రామారావు, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వై . శ్రీనివాస్ పెనుబల్లి మండల అధ్యక్షులు జి .వీరస్వామి టీపీటీఎఫ్ నాయకులు చినరాము తదితరులు పాల్గొన్నారు.


# డాక్టర్ సుధీర్ కుమార్ అభినందనీయులు

## ప్రభుత్వ పాఠశాలకు 35 వేలు విరాళం



**పెన్ పహాడ్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)** సూర్యాపేట ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధీర్ కుమార్ అభినందనీయులని ప్రధానోపాధ్యాయులు రెడ్యానాయక్ అన్నారు.గత కొంత కాలంగా మండలంలోని అన్నారం బ్రిడ్జి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ బోరు పనిచేయక నీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులునీటి కోసం ఇబ్బంది ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని 35 వేల రూపాయల తన స్వంత ఖర్చుతో బోరు వేయించి మోటర్ ఇప్పించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ కుమార్ కు పాఠ శాల ఉపాద్యాయులు విద్యార్దులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు జహంగీర్,సునీత,రాధ సత్యనారాయణ ,దాచేపల్లి అంజయ్య, సుధాకర్, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు శుభవార్త




**దేవరకొండ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం పుణ్య క్షేత్రానికి ఈనెల 25 నుంచి 27 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 25వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ వరకు దేవరకొండ బస్ స్టేషన్ నుంచి బస్సులు నడుస్తాయని, డిపో పరిధిలోని ప్రయాణికులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేవరకొండ నుంచి శ్రీశైలానికి పెద్దలకు రూ.400, పిల్లలకు రూ. 210 చార్జీలు ఉంటాయని తెలిపారు. ఈ బస్సుల్లో మహాలక్ష్మి పథకం మన రాష్ట్ర సరిహద్దు పాతాళగంగ వరకు వర్తిస్తుందని తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పోలీసులు సారపాక లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను సోమవారం పట్టుకున్నారు. సారపాక వద్ద ట్రాక్టర్ డ్రైవర్ బూరం అర్జున్ తన యజమాని బూడిదల అప్పారావు ఆదేశం మేరకు తాళ్లగొమ్మూరు గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను ట్రాక్టర్ నెంబర్ ఏపీ37 టి సి 4150 ట్రాక్టర్లో లోడ్ చేసుకొని వెళ్తుండగా బూర్గంపహాడ్ పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

## ముదిగొండ నూతన నాయబ్ తహాశీల్దార్ గా లక్ష్మి



ముదిగొండ, ఫిబ్రవరి 24, (జనంసాక్షి): ముదిగొండ మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా కె లక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో సింగరేణి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు అలాగే మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. రెవెన్యూ పరమైన సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## బదిలీ పై వెళ్లిన డీటీ కి ఘనంగా వీడ్కోలు సన్మానం



ముదిగొండ, ఫిబ్రవరి 24, (జనంసాక్షి) : ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన ఉసికల ఉపేందర్ ఖమ్మం ఎస్.వై.ఎస్.ఓ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్ (డిప్యూటీ తహశీల్దార్) గా బదిలీ పై వెళ్తున్న నేపథ్యంలో సోమవారం రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆధ్వర్యంలో రెవిన్యూ సిబ్బందితో కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా మాట్లాడుతూ అనతి కాలంలోనే ఉద్యోగులందరినీ సమన్వయం చేసుకుంటూ ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి మండల రెవిన్యూ సేవల్లో కీలక పాత్ర వహించారని అన్నారు బదిలీకి విచారం వ్యక్తం చేస్తూ, మళ్ళీ అవకాశం వచ్చినప్పుడు ముదిగొండ మండలానికి సేవలందించాలని కోరారు ఈ కొద్ది రోజుల్లోనే డిప్యూటీ తహశీల్దార్ ఉసికల ఉపేందర్ చేసిన అమూల్యమైన సేవలను తహశీల్దార్ మరియు రెవిన్యూ సిబ్బంది కొనియాడారు ఈ కార్యక్రమంలో ముదిగొండ నూతన డిప్యూటీ తహశీల్దార్ కె.లక్ష్మి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతి పత్రం..**
**అందజేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ**



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శి బుక్క రాంబాబు అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు సరైన న్యాయం జరుగుతుందని భావించినప్పటికీ మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగలేదని అన్నారు.ఈ ప్రభుత్వంలోనైనా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల పైన రాష్ట్రంలో అనేక దాడులు జరుగుతున్నాయని, జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు.ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వమే రివ్యూ పిటిషన్ వేసి వాదనలు వినిపించి అనుకూలమైన తీర్పు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.మహిళా వర్కింగ్ జర్నలిస్టులకు భద్రతతో కూడిన సౌకర్యం కల్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు.చిన్న,మధ్య తరహా పత్రికలను మీడియా ఎం ప్యానెల్ లిస్టులో చేర్చి, అందులో పని చేస్తున్న జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబు గౌడ్, జిల్లా కార్యదర్శి బుక్క రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాస రావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లారావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు లింగాల సాయి,కార్యదర్శి నందిపాటి సైదులు, కోశాధికారి వేల్పుల ప్రవీణ్, రూథర్ బిక్షం, కృష్ణమూర్తి, పరమేష్, పుట్ట రాంబాబు, గూడపూరి ప్రభాకర్, షేక్ ఆసిఫ్, వల్లాస్ శంకర్, భాస్కర్, సురేష్, కంచర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు

**టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పారుపల్లి నాగేశ్వరరావు**



చింతకాని , ఫిబ్రవరి 24 (జనంసాక్షి) ఫిబ్రవరి 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధికంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ ,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పారుపల్లి నాగేశ్వరరావు, తేజావత్. వెంగళరావు కోరారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. నాగులవంచలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ, అవకాశవాద అభ్యర్థుల పట్ల, అవినీతిపరుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని తెలియజేశారు. మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిలకు నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, రెండేళ్ళుగా ఇ-కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను, రిటైరైన ఉద్యోగుల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి నెల్లూరి.వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి. శ్రీనివాసరావు, యు.నాగేశ్వరరావు, వలపర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు బస్సు సౌకర్యం కల్పించాలి

దేవరకొండ, ఫిబ్రవరి 24(జనం సాక్షి) దేవరకొండ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థాన దర్శనానికి భక్తులకొరకు బస్సు సౌకర్యం కల్పించాలని దేవస్థాన అధ్యక్షులు వనం జగదీశ్వర్ ఆర్టీసీ అధికారులకు సోమవారం వినతిపత్రం అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రోజున శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగుతుందని, శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం వద్ద ఆర్టీసీ బస్సులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని తెలిపారు. దేవరకొండ నుండి కొండమల్లేపల్లి వెళ్లే మరియు వచ్చే బస్సులను దేవస్థానం వద్ద నిలుపుదల చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సిబ్బంది రిక్వెస్ట్ స్టాప్ వద్ద తప్పకుండ బస్సులను నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్ దేవస్థానం సభ్యులు తిరందాసు జగదీశ్వర్,పున్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం



సూర్యాపేట ప్రతినిధి, (జనంసాక్షి): జిల్లా కేంద్రం సమీపంలోని పిల్లలమర్రి చారిత్రక దేవాలయాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని ఆ దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకట కృష్ణారెడ్డి అన్నారు. సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ పిల్లల మర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మారేడు చెట్టు చుట్టూ రూ. 40 వేల వ్యయంతో రెయిలింగ్ పనులు చేయించారు. సోమవారం పూర్తయిన పనులను చల్లా లక్ష్మీకాంత్ శృతి దంపతులు పరిశీలించారు.అనంతరం త్రికూటాలయంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి వారిని ఘనంగా సన్మానించారు.


## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల ఫిబ్రవరి 24(జనంసాక్షి) చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం లో ఇటీవల కాలంలో మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించి పాకాల నరేష్ 20వేలు,జనపాల చిన్న ముత్తమ్మ పది వేలు,మర్రి రాములమ్మ పది వేలు,అంతటి చంద్రయ్య పది వేలు,దోటి మల్లమ్మ పది వేలు,బిస్మిల్లా బీ పది వేలు చొప్పున అరు కుటుంబాలకు 70 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఈ కార్యక్రమమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధు డు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్దన్,ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, కురుపతి లింగయ్య, పాకాల దినేష్,మర్రి రమేష్,నడింపల్లి గోపాల్, వెలిమినేటి హరీ ప్రసాద్, మేడ బోయిన శ్రీను,ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్, నడింపల్లి నర్సింహ, అనంతుల శంకర్, మందుగుల కుమార్,జనపాల జానయ్య,కోరబోయిన లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉంది..
- గ్రీవెన్స్ కు మీడియాను అనుమతిస్తాం..
- అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి
- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మ జిల్లా కమిటీ వినతి



**ఖమ్మం, (జనంసాక్షి) :**
జర్నలిస్టుల సమస్యలను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తానని అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉందని, దీనిపై ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.

**ఇవీ సమస్యలు:**
ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి సమస్య సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలని కోరారు. జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందన్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని కోరారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ గ్రీవెన్స్ కు ఎలక్ట్రానిక్ మీడియాను అనుమతించక పోవడాన్ని ఆక్షేపించారు. ప్రజా ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే ఈ పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల దయనీయ స్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మోహన్ రావు, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, నాగుల్ మీరా, నాయకులు పారుపల్లి కృష్ణారావు, బంకా వెంకటేష్, వీసారపు అంజయ్య, చేబ్రోలు నారాయణ, జర్నలిస్టులు ఎస్ కే సుభాను, ఉపేందర్, ధనాలకోట రవికుమార్, వేలాద్రి, ఎల్. వీరారెడ్డి, ఇరుగు వెంకటేశ్వర్లు, పడిశాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అద్భుతాల మేరీ మాత వార్షికోత్సవం

**టేకులపల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):**
మండలంలోని సులానగర్ గ్రామంలో అద్భుతాల మేరీ మాత మందిర 3వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు.సులానగర్ ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ మార్నేని అల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పీఠాధిపతులు (బిషప్) శ్రీశ్రీశ్రీ సాగిలి ప్రకాష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవానికి కన్య స్త్రీలు, సంఘ పెద్దలు, ఉపదేశులు, యువతతో పాటు మండలంలోని కోయగూడెం, మాలపల్లి తదితర గ్రామాల నుండి క్రైస్తవ భక్తులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్యాలతో అలరించిన సులానగర్ ఆర్.సి.యం చర్చ్ సంఘం వారు, చిన్నారులు నృత్యం చేశారు.అనంతరం సంఘం తరపున బిషప్ ను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫాదర్లు తుంపాటి ఆగస్టీన్, జయరాజు జయ నందు, అమృత్, తుడుం యాకోబు, విజయ్ పాల్గొన్నారు.

## చిల్లేపల్లి వద్ద ఉన్న టోల్ గేటును ఎత్తివేయాలి

**సీపీఐ డిమాండ్**



**నేరేడుచర్ల, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):**
మండలంలోని చిల్లేపల్లి వద్ద నిబంధనలను ఉల్లంఘించి నిర్వహిస్తున్న టోల్ గేటును ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన సిపిఐ ముఖ్య నాయకులతో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నేషనల్ హైవే కోదాడ నుంచి చిల్లేపల్లి టోల్గేట్ వరకు కేవలం 38 కిలోమీటర్లు ఉన్నదని, హైవే నుంచి టోల్గేటుకు 60 కిలోమీటర్ల దూరంలో ఉండాల్సి ఉంది. అయితే 38 కిలోమీటర్లకు టోల్ గేటును ఏర్పాటు చేయడం సరికాదన్నారు.టోల్గేట్ వద్ద వాహనదారులకు నిబంధనల ప్రకారం కనీస సౌకర్యాలు కల్పించలేదని విమర్శించారు. టోల్గేట్ పాయింట్ నుంచి 20 కిలోమీటర్ల వరకు ప్రయాణికులకు ఉచిత సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికీ అట్టి నిబంధనను ఎత్తివేస్తున్నారన్నారు.ఈ సమావేశం లో సిపిఐ నాయకుడు అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,కొమ్మరాజు వెంకట్, శ్రీను, జానకి రాములు,ఎస్కె భాష, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంను పరిశీలించిన డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్



**చంద్రుగొండ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ స్టేషన్ 83ను కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ శివరామకృష్ణను ఆదేశించారు. ఉదయం చంద్రుగొండ తాసిల్దార్ సంధ్యారాణి పోలింగ్ స్టేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తాసిల్దారు వెంట ఆర్ ఐ అక్బర్ ఉన్నారు.



## ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలియజేసిన బేడ బుడగజంగాలు

**చిట్యాల ఫిబ్రవరి 24(జనంసాక్షి):**
బేడ బుడగజంగాల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించి బేడ బుడగ జంగాలను బీసీ ఏ లో చేర్చేందుకు కృషిచేసిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసిన నకిరేకల్ నియోజకవర్గం బేడ బుడగజంగాల నాయకులు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సల్ల రాజు, సల్ల నరేష్, సల్లా లక్ష్మణ్,కళ్లెం మైసయ్య, ఎడవల్లి నరేష్,స్వామి, సల్ల రామచంద్, శిరిశాల రామాంజనేయులు, పర్వతం స్వాములయ్య, పర్వతం సతీష్, శిరీషాల వెంకట్,కళ్లెం రామస్వామి, సల్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎర్రకోట వేదికగా జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న ఇరాగోటి మహేష్ సత్కారం



దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పరేడ్ (ఆర్ డి సి ) క్యాంపును విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (బి.ఏ) తృతీయ సంవత్సరం విద్యార్థి ఎన్సిసి క్యాడెట్ ఇరాగోటి మహేష్ కు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం సోమవారం శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మహేష్ ( ఆర్ డీ సీ రిపబ్లిక్ డే క్యాంపు) కు వెళ్లి రావడం కళాశాల కి గర్వకారణమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ సత్యనారాయణ, సిపిడిసి సెక్రెటరీ లయన్ పి.జె శ్యాంసున్ అల్లుని ప్రెసిడెంట్ లయన్ గాజుల రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె పృథు, అకాడమీ కోఆర్డినేటర్ లింగమయ్య,జి. కోటయ్య, జి లింగారెడ్డి,డాక్టర్ రాజారామ్,వనం శ్రీనివాస్, సైదులు, లయన్స్ క్లబ్ నాయకులు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు, అధ్యాపక అధ్యాపకేతర బృందంతో తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి @ దేవరకొండ

## జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

**బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం డిమాండ్ల కోసం వారు చేయని ప్రయత్నమంటూ లేదు.అన్ని రాజకీయ పార్టీలు రేపు మాపు అని చెప్పి చేతులు దులుపుకుంటున్నాయని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం అయినా వారి యొక్క సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి గారికి బీసీ సంక్షేమ సంఘం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం.తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు.



## సినిమాల్లో రాణిస్తున్న చంద్రుగొండ యువకుడు

- అసిస్టెంట్ డైరెక్టర్ గా దేరంగుల నరసింహారావు
- పల్లెటూరు రెబల్ స్టార్ ప్రభాస్ పాన్ ఇండియా సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎదిగిన వైనం






**చంద్రుగొండ ,ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ఏజెన్సీ ఏరియాలోని మారుమూల పల్లెటూరి గ్రామం అయితేనేమి పట్టుదల ,చేయాలని తపన, నేర్చుకోవాలని ఆకాంక్ష, లక్ష్యాన్ని చేరుకోవటానికి కష్టపడే మనస్తత్వం ఇవన్నీ ఉంటే ఏదైనా సాధించవచ్చునని చూపించాడు దేరంగుల నరసింహారావు. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం నుండి మూడు కిలో మీటర్ల దూరంలో కనకగిరి గుట్టల వద్ద వేంచేసిన బెండలపాడు గ్రామానికి చెందిన నరసింహారావు చిన్ననాటి నుండి పాఠశాలల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో రాణిస్తున్న సమయంలోనే ఒక నాటకం అతన్ని మలుపు తిప్పింది. ఆ నాటకానికి స్వయంగా తనే స్టోరీ కూడా రాయడంతో ఉపాధ్యాయులు అతన్ని అభినందించి మెచ్చుకున్నారు. దేరంగుల రామస్వామి, శ్రీదేవిల కుమారుడు నరసింహారావుది సాదాసీదా కుటుంబం. చంద్రుగొండలో 10 వరకు చదివిన అనంతరం నల్గొండలో పాలిటెక్నిక్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. 2016 లో సినిమా ఇండస్ట్రీకి తన కలల ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి వెళ్లిన అతనికి ఊరికనే అవకాశాలు రాలేదు. ఎన్నో కష్టనష్టాలు అనుభవించి చిన్న చిన్న సినిమాలు చేసిన అవి రిలీజ్ అవ్వకపోవడంతో షార్ట్ ఫిలిమ్స్ చేశాడు. అదే సమయంలో 2018లో శ్రీకారం మూవీ డైరెక్టర్ కిషోర్ పరిచయంతో అతనికి బ్రేక్ వచ్చింది. అసిస్టెంట్ డైరెక్టర్గా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్ పాన్ ఇండియా మూవీకి అసోసియేట్ డైరెక్టర్గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం హీరో సూర్య, మాస్ మహారాజ్ రవితేజలకు అనువైన రెండు స్టోరీస్ ను ఉంచుకొని ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇతని కున్న ప్రత్యేకమైన టాలెంట్ అప్పటికప్పుడు స్టోరీస్ కి డైలాగ్స్ వ్రాయగలటం. ఇతను సినిమాల్లో మరింతగా రాణించి పెద్దపెద్ద డైరెక్టర్లు హీరోలకు పని చేయాలని చంద్రుగొండ మండల వాసులు అతనిని అభినందిస్తూ కోరుకుంటున్నారు. ఇతనిని ఆదర్శంగా తీసుకొని యువత తమకు ఉన్న అవకాశాలను ఆకాంక్షలను నిజం చేసుకోవాలని కోరుకుందాం.





## అకాల వర్షాలతో పంట నష్టానికి పరిహారం చెల్లించాలి

- పంట నష్టాలపై సమగ్ర సర్వే జరిపించాలి
- వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నాకు తరలిరండి
- అఖిలభారత రైతు కూలీ సంఘం పిలుపు

**టేకులపల్లి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, మిరప, వరి తదితర పంటలకు సమగ్ర సర్వే నిర్వహించి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరహారం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం (నేడు) టేకులపల్లి మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జ,మండల అధ్యక్షులు ఎట్టి నరసింహారావు పిలుపునిచ్చారు. సోమవారం టేకులపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అకాల వర్షంతో టేకులపల్లి మండలంలోని బేతంపూడి,బద్దు తండా,సామ్య తండా, తుమ్మల చలక,చుక్కల బోడు,మంగళ తండా,కుంటల,మద్దిరాల తండా,ఇంకా మండలంలో తదితర గ్రామాలలో మొక్కజొన్న నేలమట్టం అయ్యాయని వారు అన్నారు. చేతికిందిన మొక్క జొన్న నేల పాలు కావడంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతు కన్నీరు కారుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని భరోసా కల్పించి ధైర్యాన్ని ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, (ఐఎఫ్‌టియు) రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల నాయకులు బోడ మంగిలాల్, చింతలాలమ్మ, జయరాం, గుగులోతు లక్ష్మణ్, సూర్యం,నందా, లాలు, బదావత్ పూల్ సింగ్,వీసం నాగేందర్, చింత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరుమండలంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్ విస్తృత పర్యటన






**కల్లూరు ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయ దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ దంపతులు కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన శుభకార్యాలలో పాల్గొన్నరు. అదేవిధంగా పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు, మండల పరిధిలోని పెద్ద కోరు కొండి గ్రామంలో షేక్ జానీ కుమార్తె రజియా వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మర్లపాడు గ్రామంలో గార్నెపూడి కృష్ణయ్య రాణమ్మల మనవరాలు దయంక్షత అన్నప్రాసన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. అదేవిధంగా పెద్ద కోరు కొండిగ్రామంలో, మర్సకట్ల మునయ్య,, తడికమళ్ళ వెంకటి లు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. మర్లపాడు గ్రామానికి చెందిన కస్తాల రాధాకృష్ణ, మృతి చెందగా వారి దిశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీ రజా ప్రభాకర్ చౌదరి, సి డి సి చైర్మన్ కస్తాల నరేంద్ర, బండి వీరబాబు,తోటకూర శేషగిరిరావు, భాగం ప్రభాకర్ చౌదరి, జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మర్సకట్ల బాలశౌరి, కల్లూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుఆలకుంట నరసింహారావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, మర్సకట్ల రాధాకృష్ణ, బుగూడూరు వెంకటరెడ్డి, బీరవెల్లి మాధవ్.మట్టా రామకృష్ణ, నోటి కృష్ణారెడ్డి, గ్రామ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములకు రక్షణ ఏది..?


- కళ్ళముందే కబ్జాకు గురవుతున్న చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల అలసత్వం విడాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం
- ఖమ్మం మున్సిపల్ కమిషనర్ కి సీపీఐ(ఎం) వినతి




**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలో ప్రభుత్వ భూములు పరిరక్షణలో అధికారులు అలసత్వం విడాలని, నగరంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం లు విమర్శించారు. సోమవారం ఖమ్మం నగరంలో ప్రభుత్వ ప్రధాన హాస్పటల్ స్థలాలు పరిరక్షించాలని ఖమ్మం నగర కమిషనర్ కు సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ స్థలాన్ని అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు చూసి చూడనట్టు ఉండడం సరైన కాదన్నారు. 70 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను వారసత్వం పేరుతో చేజిక్కించేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఇలానే కబ్జాల పర్వం కొనసాగితే నగరంలో ప్రభుత్వ భూములు మిగలవన్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. వందల కోట్ల విలువైన భూములను అన్యాక్రాంతానికి గురవుతుంటే జిల్లా యంత్రాంగం నిద్రపోతుందా అని విమర్శించారు. తక్షణమే జిల్లా మంత్రులు స్పందించి ప్రభుత్వ భూమి పరిరక్షణకు పూనుకోవాలన్నారు. భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, పత్తిపాక నాగ సులోచన, మండల కార్యదర్శులు బత్తిని ఉపేందర్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల అధిక కాంతి
# చోదకులకు లేదు మనశ్శాంతి

- డార్క్, హై వే రోడ్లలో హై భీమ్ లైట్స్ వాడాలి..
- సగటున రోజుకు 71 రహదారి ప్రమాదాలు..
- ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా పార్కింగ్..







**మణుగూరు, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):** రెండు, మూడు, నాలుగు చక్రాల వాహనాల హెడ్ లైట్లకు నిర్దిష్ట ప్రమాణాలను సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ (సీ ఎం వి ఆర్), 1989 ప్రకారం కలిగి ఉండాలి. వీటిలో హెడ్‌లైట్ల ప్రకాశం, కాంతి కిరణాల ఫోకస్ రహదారి మీద పడేలా ఉండాలి. వాహన తయారీదారులు ఈ ప్రమాణాలను పాటించడం తప్పనిసరి.అయితే, ఈ నిబంధనలు కొంతమంది తయారీదారులు ,అమ్మకందారులు మార్గదర్శకాలను పాటించకుండా మార్కెట్ లోకి విడుదల చేస్తున్నారు. వాహన కాంతి ఆకర్షణ చూపి హెడ్‌లైట్లు నిబంధనలకు విరుద్ధంగా అమర్చి జోరుగా అమ్మకాలు జరుపుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో రెండు మూడు నాలుగు చక్రాల వాహనాలు హెడ్ లైట్స్ కొన్ని ప్రత్యేక నిబంధనల ప్రకారం ఉండాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా రహదారిని చూడాల్సిన లైట్లు ఎదుటి వాహనాలు నడిపే వారి కళ్ళపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. భారీ వాహనాల హెడ్లైట్స్ రెండు అంతకుమించి లైట్స్ పెట్టడం వల్ల ఎదురుగా వచ్చే చోదకులకు రహదారి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనదారులు హై బీమ్ లైట్స్ నియంత్రణ లేకపోవడం వల్ల రాత్రివేళ ఎదురుగా వచ్చే వాహనదారుల దృష్టిని దెబ్బతీసి ప్రమాదాలకు గురిచేస్తున్నారు. 2024 లో తెలంగాణలో సగటున రోజుకు 71 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వీటిలో రోజుకు సుమారు 18 మంది ప్రాణాలు కోల్పోయారు ఏడాదిలో 26 వేల ప్రమాదాల్లో 7 వేల మంది మరణించగా 20 వేల మంది గాయపడ్డారు. హై భీమ్ లైట్స్ వాడకం ప్రమాదాలను పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**లైట్స్ వాడకం ఎలా :**
సురక్షిత ప్రయాణం కోసం డ్రైవర్లు హైబీమ్, లోబీమ్ హెడ్‌లైట్లను సరైన సందర్భాల్లో ఉపయోగించడం తెలుపు, పసుపు రంగులో ఉండి 30 మీటర్లు, గరిష్టంగా 100 మీటర్లు కనిపించేలా ఉండాలి.అంతర్గత రోడ్లు,నివాస ప్రాంతాల్లో లో భీమ్ లైట్స్, డార్క్,హై వే రోడ్లలో హై భీమ్ లైట్స్ వాడాలి.వాహన కాంతి అధికంగా పైకి లేవకుండా నేరుగా రోడ్డు మీదకు పడేలా అమర్చాలి.ప్రామాణికంగా 1.5 మీటర్ల దూరంలో 5 డిగ్రీల కోణంలో దిగువకు ఉంచాలి.రోడ్ ఉపరితలాన్ని సరైన కోణంలో అంగీలేషన్ ఫోకస్ పడేలా చేయాలి

**రోడ్ మీదకు వెళ్ళాలంటే భయమేస్తుంది:**




కార్, బస్ , లారీలకు ముందు భాగం 3 నుంచి 6 లైట్స్ పెడుతున్నారు.రాత్రి సమయంలో కారు నడపాలంటే భయమేస్తుంది. భారీ వాహనాల హెడ్ లైట్ వల్ల నేరుగా కళ్ళ మీద పడి రోడ్ కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు.అప్పర్ డిప్పర్ కొట్టిన భారీ వాహనాలు హై భీమ్ లైట్స్ వేసి నడపటం వల్ల దారి కనిపించటం లేదు.దీంతో వాహనాన్ని పూర్తిగా ఆపి వెళ్ళాల్సి వస్తుంది.ఇసుక లారీల వల్ల రాత్రి వేళలో వాహనం నడపలేక పోతున్నాము. ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారు. ఒకప్పుడు గంటలో వెళ్లే ఇప్పుడు మూడు గంటలు సమయం పడుతోంది. ప్రభుత్వ ,అధికారులు చర్యలుచేపట్టాలి.

**- బండి అశోక్ వాహన చోదకులు**

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు:**
భారతదేశంలో వాహనాల నిర్వహణ, రహదారి భద్రత, దృష్ట్యా నిబంధనలు పాటించాలి. హై బీమ్ హెడ్లైట్ వాడకం వల్ల ఎదురుగా వచ్చిన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి.హైవేలు చీకటి రోడ్లపై ఎక్కువ ప్రమాదకరం. రోడ్డు గుంతలు మలుపులు సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరుగుతాయి. మంచు,వర్షం ఉన్న సమయంలో ఫాగ్ లైట్స్ వాడాలి.ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ హెడ్లైట్ అవసరాన్ని బట్టి వాడాలి. అధికంగా పైకి లేదా కిందికి తిప్పితే ఇతర వాహనదారులకు ఇబ్బందికరం. అనాధికారికంగా ఎల్ఈడి లైట్ అమర్చడం చట్ట విరుద్ధం. అలాంటి వ్యక్తులకు జనామానాలు విధించబడతాయి. స్టాండర్డ్ లైటు మాత్రమే వాడాలి. నిబంధనలు విరుద్ధంగా హెడ్లైట్స్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**- వెంకట పుల్లయ్య ఎం వి ఐ భద్రాచలం..**



## ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలి

### ఎన్నికల ప్రచారంలో అమరవాది లక్ష్మీనారాయణ చేసిన వ్యాఖ్యలు సరికాదు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేసిన వ్యాఖ్యలు సరికాదని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ అధ్యక్షులు మీలా వంశీ ఆధ్వర్యంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు సోమవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో టౌన్ సీఐ వీర రాఘవులుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమ నరసయ్య మాట్లాడుతూ ఈ నెల 13న జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. 11 ఏళ్ల రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉండి ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలన్నారు.ఆర్యవైశ్యులకు సమస్యలు వస్తే రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆయన స్పందించకపోతే ఎవరి దగ్గరకు వెళ్లాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 30 లక్షల మంది ఆర్యవైశ్యులు ఉంటే 1000 మంది ఓటర్లు ఉండడం ఏమిటని ప్రశ్నించారు.ఆయన అధ్యక్ష పాలనలో ఆర్యవైశ్యులంతా వెనుకబడ్డారని, విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.ప్రతి ఆర్యవైశ్యుడికి ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలన్నారు. ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మీలా వంశీ మాట్లాడుతూ ఇప్పటికీ 11 ఏళ్ల అధ్యక్ష పదవిలో అమరవాది లక్ష్మీనారాయణ ఉన్నారని, ఆయన వల్ల ఆర్యవైశ్యులకు జరిగింది ఏమీ లేదన్నారు.ఎన్నికల ప్రచారంలో తోటి ఆర్యవైశ్యుల పట్ల ఆయన చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు.ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆయన ఏం చేశారో చెప్పకుండా తోటి ఆర్యవైశ్యుల పట్ల వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు.రాష్ట్రంలోని జిల్లాల్లో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై పట్టింపు లేదని, సమస్యల పరిష్కారంకు ఒక ప్రణాళిక తయారు చేసింది లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గుండా శ్రీధర్, చింత వెంకన్న, యామ సంతోష్, మహంకాళి శివ, తల్లాడ కృష్ణమూర్తి, మాద్దుల శంకర్, కొత్త వెంకటేశ్వర్లు, కర్నాటి వంశీ, కొత్త వెంకన్న, వంగవీటి రమేష్, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

---

- శైవ ఆలయాలలో శివపార్వతుల కళ్యాణం..
- హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల వేడుకోలు
- తెల్లవారుజాము నుంచే ప్రారంభం కానున్న పూజా కార్యక్రమాలు

# మహాశివరాత్రి పర్వదినాన
# ముస్తాబవుతున్న శైవ క్షేత్రాలు..





**మణుగూరు, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):** హిందూ మతంలోని త్రిమూర్తులలో శివుడు (బ్రహ్మ, విష్ణు, మహేశ్వర) ఒకరు. ఆయన సృష్టి, స్థితి, లయలను నియంత్రించే పరమాత్ముడు శివుడు అనగా మంగళకరుడు, విశ్వానికి శాంతిని, మోక్షాన్ని ప్రసాదించేవాడు. శివునికి అనేక పేర్లు అవతారాలున్నాయి. మహాదేవుడు, పశుపతి, నీలకంఠుడు, గంగాధరుడు, అర్ధనారీశ్వరుడు,కైలాసపతి, భోళా శంకరుడు గా పిలుస్తారు. శివుడి పేరు వినగానే శివరాత్రి గుర్తుకొస్తుంది. మహా శివరాత్రి పర్వదినం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన రాత్రులలో ఒకటి. ఇది శివభక్తులకు ప్రత్యేకమైన రోజు, శివునికి ఉపవాసం చేసి, జాగరణ చేసి, భక్తిపూర్వకంగా పూజలు చేస్తే విశేష ఫలితాలను పొందుతారని, ప్రతి ఏటా మాఘమాసం శుక్లపక్షం చతుర్దశి నాడు మహా శివరాత్రిని ఘనంగా జరుపుకుంటారని శ్రీశ్రీశ్రీ వేద గాయత్రి ఆలయ వ్యవస్థాపకులు దయానిధి వసంత ఆచార్యులు తెలిపారు.

**మహా శివరాత్రి ఎందుకు జరుపుకుంటారు?:**
పురాణాల ప్రకారం, మహా శివరాత్రి శివుడు పార్వతీదేవి వివాహమైన రోజు. భక్తులు ఈ రోజును అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే శివపార్వతుల కృపకు పాత్రులు అవుతారు.లింగ పురాణం ప్రకారం, బ్రహ్మ విష్ణువులు ఎవరు గొప్పవారు అనే విషయంలో వాదించుకుంటున్నప్పుడు, అకస్మాత్తుగా ఒక అగ్ని స్తంభం వారి ముందుకు వచ్చింది. ఈ స్తంభానికి మొదలు, చివర ఎక్కడ ఉన్నాయో కనుగొనాలని బ్రహ్మ, విష్ణువులు ప్రయత్నించారు. ఈ అగ్నిస్తంభమే శివలింగం, శివుడు లింగరూపంలో వెలసిన రోజు మహా శివరాత్రి గా ప్రసిద్ధి పొందింది.

**మహా శివరాత్రి ప్రత్యేకత:**
భక్తులు ఉపవాసం చేసి, శివునికి అభిషేకం చేస్తారు. జాగరణ లో రాత్రంతా శివుని భజనలు పాడుతూ, తపస్సు చేస్తారు.పంచాక్షరి మంత్ర జపం: ఓం నమశ్శివాయ మంత్రాన్ని జపించడం శివుని అనుగ్రహాన్ని పొందేందుకు అత్యంత శ్రేష్ఠమైన పద్ధతి. పాలు, పెరుగు, తేనె, పంచామృతం, బిల్వదళాలతో శివుని అభిషేకం చేస్తారు.మహా శివరాత్రి ద్వారా కలిగే ఫలితాలుపాప విమోచనం,మోక్షప్రాప్తి, శాంతి, ఆయురారోగ్య సిద్ధి శివ కృప కలుగుతాయి.

శివరాత్రి ఎందుకు చేయాలి? :
మహా శివరాత్రి శివ భక్తులకు అత్యంత పవిత్రమైన రోజు. అత్యంత మహిమ కలిగి కోరిన కోరికలు తీర్చే భోళా శంకరుడు పరమశివుడు ఈ రోజున శివుని ఉపాసన చేయడం వల్ల పాప విమోచనం, ఐహిక పారలౌకిక శ్రేయస్సు లభిస్తాయని నమ్మకం.పాప విమోచనం గత జన్మల నుండి వచ్చిన పాపాలను తొలగించడానికి.శివ అనుగ్రహం తో కష్టాలను తొలగించి, ఆనందం, ఆయురారోగ్యం కలుగుతాయి. భక్తులు శివుని ఆరాధన ద్వారా మోక్షప్రాప్తి ముక్తిని పొందగలరని విశ్వాసం.కుటుంబ శ్రేయస్సు, సుఖ: శాంతుల కోసం శివపూజ చేస్తారు.శివుని ధ్యానం, భజనలు మనసుకు ఆధ్యాత్మిక ప్రశాంతతను ఇస్తాయి.

**మహా శివరాత్రి ఎలా చేయాలి?:**
శివరాత్రి నాడు భక్తులు ఆహారం తీసుకోకుండా ఉపవాసం చేస్తారు.కొంత మంది నీరు, పాలు మాత్రమే తాగుతారు.కొంత మంది పండ్లు, తేనె, నెయ్యి వంటి సాత్విక ఆహారం తీసుకుంటారు.పాలు, పెరుగు, తేనె, చందనం, గంగాజలం, బిల్వదళాలతో శివలింగాన్ని అభిషేకించాలి. అభిషేక సమయంలో "ఓం నమః శివాయ" లేదా "మహా మృత్యుంజయ మంత్రం" జపించాలి. శివుని ముందు దీపం వెలిగించి పూజ చేయాలి.బిల్వపత్రాలు, నైవేద్యం సమర్పించాలి."శివ అష్టోత్తర శతనామావళి" లేదా "శివ సహస్రనామావళి" చదవాలి.

**రాత్రంతా శివ భజనలు పాడాలి..**
శివ కథలు వినాలి లేదా పారాయణం చేయాలి.ధ్యానం, శివనామ స్మరణ చేయాలి.నిరాశ్రయులకు అన్నదానం చేయాలి.పేదలకు వస్త్రదానం చేయడం, సేవా కార్యక్రమాలు చేయడం మంచిది.



## యువత స్వయం కృషితో ఎదగాలి

### పసునూరి యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 24 ( జనంసాక్షి ) :**
యువత స్వయం కృషితో ఎదగాలని మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్ లో భారత్ బైక్ బజార్ బైక్ కన్సల్టెన్సీను నూతన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదుగుతూ జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని చేసుకోవాలన్నారు. ఉద్యోగం రాలేదని ఏపని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా యువత స్వయం శక్తితో ఎదగాలన్నారు. తాము ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి చూపించాలన్నారు. జాతీయ రహదారి వెంట ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు అనంతరం భారత్ బైక్ బజాజ్ ప్రొప్రైటర్ ఎండి లతీఫ్ ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, నజీర్ మౌలానా, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు నాయక్, మంగ్యా నాయక్, ఎలిమినేటి సాయి, విప్పలపల్లి జితేందర్ యాదవ్, హెూండా షోరూం మేనేజర్ యుగేందర్ రెడ్డి, మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్ అండ్ మొబైల్ నిర్వాహకులు కూన భానుచందర్, రంగీల ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాకులు కరుణాకర్ గౌడ్, రాంరెడ్డి చికెన్ సెంటర్ నిర్వాహకులు వెంకటేశ్వర్లు యాదవ్, ఇస్లావత్ సురేష్ నాయక్, హబీబ్, భూతరాజు లింగం, బాబా, మురళి, అందుగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సన్న దాన్యానికి 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలి..

### టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ పై ధర్నా..

**తుంగతుర్తి ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
రైతులు సన్నధాన్యాన్ని అమ్ముకున్న నేటికీ 500 రూపాయలు ప్రభుత్వం బోనస్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలోని రోడ్డుపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఐకెపి సెంటర్ల లో సన్న ధాన్యం కాంటా వేసి ధాన్యం అమ్ముకొని రెండు నెలలు దాటినా రైతులకు బ్యాంకు ఖాతాలలో బోనస్ జమ చేయక పోవడం విచారకరమన్నారు గత పదనాలుగు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు రైతులకు అన్యాయం చేసిందని అన్నారు.. రైతు భరోసా. రైతు రుణ మాఫీ. పూర్తి చేయలేదని. యాసంగి పంటకు కాలువ చివరి దాకా నిరీవ్వకుండా పంటలు ఎండి పోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం. మండల నాయకులు గుండాగానీ రాములు గౌడ్ మాజీ ఎంపీటీసీ నరేష్. వీరోజీ. కొండగడుపుల నాగయ్య. మహేందర్. భాస్కర్. మట్టిపెల్లి వెంకట్.. జటంగి రవి.. గోపగాని శ్రీనివాస్. ఉప్పుల నాగమల్లు.. మరియు అన్ని గ్రామాలముఖ్య నాయకులు. రైతులు పాల్గొన్నారు.





## నారి న్యాయ సదస్సులో మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మకు సన్మానం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర నారి న్యాయ సదస్సులో రాష్ట్రంలో లక్ష సభ్యత్వాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం గాంధీభవన్ లో నిర్వహించిన అభినందన సభలో జిల్లా కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మను కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీతరావు ఘనంగా సన్మానించారు.సభ్యత్వాల నమోదులో భాగంగా సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలో అగ్రభాగాన నిలవడం పట్ల అభినందించారు.ఈ సందర్భంగా వేములకొండ పద్మ మాట్లాడుతూ మాజీ మంత్రి, పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ సహకారంతో తాను సూర్యాపేట జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు.మహిళా కాంగ్రెస్ కమిటీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన కృషిని గుర్తించి సన్మానించి అభినందించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్రంపోడులో 26మంది టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు'

**గుర్రంపోడు మండలం ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**



వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గుర్రంపోడు మండలంలో 26 మంది ఓటర్లు ఉన్నారని ఇంచార్జీ తహశీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్ తెలిపారు. సోమవారము మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంఓ 18 మంది పురుషులు, 8 మంది మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. ఈ నెల 27న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ 199లో ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.

## అధునాతన డిజైన్లతో కస్టమర్ల నమ్మకాన్ని పొందాలి

### మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ టౌన్,ఫిబ్రవరి24,జనం సాక్షి**
నల్గొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజైర్ కన్స్ట్రక్షన్స్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణం అభివృద్ధితో పాటు, నూతన వెంచర్లు గృహాలు, అధునాతనమైన డిజైన్లతో రూపుదిద్దు కుంటుద్దన్నారు.అన్ని పర్మిషన్లతో కస్టమర్ల నమ్మకం పొంది మన్ననలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసైర్ కన్స్ట్రక్షన్స్ ఇంజనీర్ మహమ్మద్ అలీముద్దీన్ మాట్లాడుతూ నూతన ప్లాన్స్ మున్సిపల్ పర్మిషన్స్,అన్ని రకాల కన్స్ట్రక్షన్స్, మున్సిపల్ లైసెన్స్ ద్వారాపొంది ప్రజలకునమ్మకమైనసేవలుఅందిస్తామనిమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అభగోని రమేష్ గౌడ్,ఎల్ టి పి అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ ఇంజనీర్ పృథ్వీరాజ్, మాజీ కౌన్సిలర్లు నవీన్ గౌడ్,గణేష్,ప్రదీప్ నాయక్,బాబా, ఖలీల్,ఇబ్రహీం,సమద్,ఇన్నా దెవలపర్స్ బాబా,హను ఖలీల్ పాల్గొన్నారు.






## జాతీయ స్థాయి కరాటే పోటీలలో దేవరకొండ విద్యార్థుల ప్రతిభ

### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)**
జపాన్ కరాటే అసోసియేషన్ ఎస్ ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ ఆధ్వర్యంలో షాటోకన్ తెలంగాణ స్టేట్ వారియర్ కప్ ఛాంపియన్షిప్ ఆదివారం ఫిబ్రవరి 23 న నల్గొండ ముగిసింది .దేవరకొండ నుండి మాస్టర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోటీలో పాల్గొని వివిధ విభాగలాలో గెలుపొందిన విద్యార్థులను సోమవారం స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. వారిని ఉద్దేశిస్తూ కరాటే ఆత్మరక్షణ, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని, ప్రతి తల్లితండ్రులు వారి పిల్లలను చిన్నపటి నుండి క్రీడాలను ప్రోత్సహించాలని తెలిపారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందజేసిన పొట్ట విజయ్ కుమార్ కు మాస్టర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పోటీలలో ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్స్ జె.సమన్వి, వి.వివాంక్ ఎన్.అనంత భవిష్,సాత్విక్, బి.శ్రేష్ట, ఏ.దేవాన్ష్ దినేష్. డి.జ్ఞానేశ్వర్, పి. అంజి,ఏ.చరణ్, ఎం.రాజ్ కుమార్.అనుష్క విఘ్నేశ్వరి అనూష, అంజలి,సింధు, సన గౌరీ ప్రియద్వితీయ స్థానంలో వెన్నెల,దీక్షిత, తన్య శ్రీ, అక్షయ,సిరి చందన, ప్రశాంతి,కే.రాజేశ్వరితృతీయ స్థానంలో వారు, పి .ఉమావతి, శరణ్య, అఖిల, నందిని, అశ్విని, గౌతమి, రచిత, షర్మిల, బహుమతులను గెలుపొందారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్ , ముత్యాల సర్వయ్య ,కిన్నెర హరికృష్ణ,దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులుఎన్ విటీ , మొయిన్ పాషా , మురళి కృష్ణ, ఇమ్రాన్, దయాకర్, తిరుపతి, మని,మరియు అసోసియేషన్ మాస్టర్స్ పాల్గొన్నారు.



## కలశ స్థాపనతో ప్రారంభమైన మహా శివరాత్రి ఉత్సవాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న సత్య సాంబశివ స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలు మొదటి రోజు సోమవారం కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ప్రత్యేక మండపంపై గణపతి పూజ పుణ్యాహవాచనం, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ, రుద్ర హెూమం పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ మాట్లాడుతూ ఈనెల 26 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 24 గంటలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా తెల్లవారుజామున 6 గంటల నుండి 12 గంటల వరకు భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి,వారి స్వహస్తాలతో అభిషేకం చేసుకోవచ్చని తెలిపారు.మారేడు దళాలతో పూజ, శివలింగాకృతిలో దీపోత్సవం ఎదుర్కోలు మహెూత్సవం, శివ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బెలిదే అశోక్, యామా వెంకటేశ్వర్లు, యామ విజయలక్ష్మి, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి దామెర బాబురావు ను గెలిపించండి



**నల్గొండ టౌన్,ఫిబ్రవరి24,జనం సాక్షి**
బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ : విశారదన్ మహారాజ్ నల్గొండ,ఖమ్మం,వరంగల్ నియోజకవర్గ ధర్మ టీచర్స్ యూనిటీ (డిటియు)తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దామెర బాబురావును గెలించాలని బీసీ,ఎస్సీ, ఎస్టీ,రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ కోఆర్డినేటర్ విశారదన్ మహారాజ్ కోరారు.గురువారం నల్లగొండ పట్టణ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిసారి అగ్రకుల ఆధిపత్య యూనియన్లకు సంబంధించిన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులే నిలబడి శాసనమండలికి వెళుతూ,ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థను గాని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని గాని,ఏ మాత్రం పాటుపడకుండా వారి వ్యక్తిగత స్వలాభం కోసం,వారి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించు కోవడానికి మాత్రమే వారు శాసనమండలికి వెళుతున్నారని తెలిపారు.మొట్టమొదటిసారిగా ధర్మ టీచర్స్ యూనిటీ ఒక అణగారిన వర్గాల అభ్యర్థిగా తనను ఎమ్మెల్సీ బరిలో నిలపడం జరిగిందని అన్నారు,ఇది చాలా హర్షించదగిన విషయం అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాబురావు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించాల్సిందిగా ఆయన నియోజక వర్గ ఉపాధ్యాయ లోకాన్ని కోరారు,ఎమ్మెల్సీ అభ్యర్థి దామెర బాబురావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి,ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించడానికి100 శాతం కృషి చేస్తానని మీ అందరికీ మాటిస్తున్ననన్నారు.ఈ సమావేశంలో డిటియు బాధ్యులు లింగమల్లు యాదవ్,ఉపేందర్, మామిడి శంకర్,నాగయ్య, సుధాకర్,వెంకటేశ్వర్లు, భిక్షమయ్య, జమదగ్ని, నాగరాజు, వాసు, షాబోద్దిన్,డేవిడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుందర్ రాజు యాదవ్ కు అఖిల భారత యాదవ మహాసభ సంపూర్ణ మద్దతు

**నల్గొండ టౌన్,ఫిబ్రవరి 24,జనంసాక్షి**
వరంగల్,ఖమ్మం,నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సుందర్ రాజు యాదవ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు నల్లగొండలోని యాదవసంఘం భవనంలో జరిగిన విలేకరులతో సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వరంగల్ కేంద్రంగా విద్యాసంస్థలను నిర్వహిస్తున్న సుందర్ రాజు యాదవ్,అనేక మంది పేదపిల్లలకు ఉచిత విద్యను అందించడమే కాకుండా వారి ఉన్నత చదువులకు కూడా తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు.అటు టీచర్లు,ఇటు విద్యార్థుల సమస్యలపై సమగ్ర అవగాహన ఉన్న సుందర్ రాజు యాదవ్ ను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవడం ద్వారా విద్యారంగ సమస్యల పరిష్కారానికి దారిపడు తుందని చెప్పారు. నల్లగొండ జిల్లాలో ఉన్న యాదవ టీచర్లతో పాటు బహుజన అధ్యాకప కులందరూ సుందర్ యాదవ్ కు మద్దతు పలకాలనీ కోరారు.తొలిదశ తెలంగాణ ఉద్యమం నుంచి తెలంగాణ సాధన వరకు సుందర్ రాజు యాదవ్ కుటుంబం అంతా ఉద్యమ నేపథ్యంతోనే ఉన్నారనీ, సమాజంలో అన్ని వర్గాల వారికి అండగా ఉంటున్న సుందర్ రాజ్ కు ఈ సమయంలో మనమంతా అండగా ఉండి గెలుపుకు క్రుషి చేయాలని పిలుపునిచ్చారు. గొర్రెల కాపరుల సంఘం మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సోమనబోయిన సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ గొర్రెల మందకు కాపలాగా తోడేళ్ళను పెట్టు కోవద్దని కోరారు. బహుజనవాదం పేరుతో కొంతమంది ద్వంద వైఖరితో గందరగోళం స్రుష్టించే ప్రయత్నం చేస్తున్నారనీ,ఉపాధ్యాయులకు అన్ని రకాలుగా సుందర్ రాజుకే బహుజనులంతా మద్దతివ్వాలన్నారు. యాదవ భవన్ ట్రస్ట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ వాదం, సామాజికవాదం బాగా పుంజు



కుంటున్న సమయంలో ఒక యాదవ బిడ్డ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో టిడిపి నల్లగొండ నియోజకవర్గ ఇన్ ఛార్జి ఎల్ వి యాదవ్,బహుజన రాష్ట్ర కార్యదర్శి కె పర్వతాలు యాదవ్,యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు,యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు గుండెబోయిన జానయ్య యాదవ్,యాదవ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చల్లా కోటేశ్ యాదవ్, కుంటిగొర్ల లింగయ్య,నల్లబెట్టి పురుషోత్తం యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, అబ్బనబోయిన ఏడుకొండలు యాదవ్,బురం గురవయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇండ్లు మంజూరు చేయరాదు

**ప్రతి మండలంలో నమూనా ఇండ్లు**
**ఇద్దరు మేస్త్రీలకు న్యాక్ ద్వారా శిక్షణ**
**అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయాలి**
**రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్**



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
అనర్హులకు ఇండ్లు మంజూరు చేయరాదని రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ అన్నారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదవారికి ఇళ్ళు నిర్మించటం కోసం గ్రామ సభల ద్వారా అర్హులను ఎంపిక చేయటం జరిగిందని,ఒక్క అనర్హునికి ఇల్లు మంజూరు చేయకూడదని అన్నారు.గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులు మరలా క్షేత్ర స్థాయి లో పరిశీలించి ఎవరైనా అనర్హులుంటే గుర్తించి తిరస్కరించాలని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు 400 చదరపు అడుగులలో హాల్, కిచెన్, బాత్రూం, ఒక బెడ్ రూమ్ లను నిర్మించాలని తెలిపారు.తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టేలా ప్రతి మండలంలో ఇద్దరు మేస్త్రీలకి న్యాక్ ద్వారా శిక్షణ ఇప్పిస్తామని,అలాగే నియోజకవర్గంలోని ఒక్కొక మండలంలోఒక్కొక్క టెక్నాలజీ ఉపయోగించి ఒక నమూనా ఇల్లులు నిర్మించి తక్కువ ఖర్చుతో ఇల్లు పూర్తి అయ్యేలా లబ్దిదారులకి, మేస్త్రీలకి అవగాహనా కల్పించాలని సూచించారు.బేస్ లెవల్, గోడలు నిర్మించాక , స్లాబ్ పూర్తి, మొత్తం ఇల్లు పూర్తి ఇలా 4 విడుతలలో లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.మహిళా సాధికారత పెంచుటకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రతి మండలంలో రెండు ఇటుకలు తయారీ కేంద్రాలను, రెండు సెంట్రింగ్ సామాగ్రి యూనిట్లను ఏర్పాటు చేయాలని, వాటిని ఉపయోగించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించేలా కృషి చేయాలని తెలిపారు.జిల్లాలో అసంపూర్తిగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయుటకు,మౌళిక వసతుల కల్పనకు కావాల్సిన నిధుల కొరకు ప్రతిపాదనలు పంపాలని, వెంటనే నిధులు మంజూరు చేయటం జరుగుతుందని అన్నారు. తదుపరి అధికారులతో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేసి లబ్ధిదారులకి అందించే విధంగా సిద్దం చేయాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23 మండలాల పరిధిలో గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపిడిఓలతో సూపర్ చెక్ చేసి ఎక్కడైనా అనర్హులను గుర్తిస్తే వెంటనే తిరస్కరిస్తామని అన్నారు.మహిళా సాధికారత కొరకు మహిళలచే ఇటుకల తయారీ కేంద్రాలు,సెంట్రింగ్ సామాగ్రి యూనిట్లను ఏర్పాటు చేస్తామని,అలాగే ప్రతి ఇంటికి ఇసుక అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ వివి అప్పారావు,హౌజింగ్ ఎస్ఈ వెంకటదాస్ రెడ్డి,పిడి ధర్మారెడ్డి,పిఆర్ ఈఈ వెంకటయ్య, ఆర్అండ్ బి డిఈ పవన్, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌజింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేబిపి బెస్ట్ బడ్డీస్ ఆధ్వర్యంలో టాయిలెట్ నిర్మాణం

**మర్రిగూడ, ఫిబ్రవరి24,( జనంసాక్షి):**
కేబిపి బెస్ట్ బడ్డీస్ ఆధ్వర్యంలో టాయిలెట్ నిర్మాణం, మర్రిగూడ మండలంలోని ఖుదాబాక్షిపల్లి గ్రామంలో పాత గ్రామపంచాయతీ ఆవరణలో గత ఆరు సంవత్సరాల నుండి ఉచిత ట్యూషన్ ను బొమ్మరగోని కుమార్, లింగస్వామి మనిషా శిరీష ఎలాంటి ఫీజు తీసుకోకుండా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు నిర్వహిస్తున్నారు. అయితే విద్యార్థులకు టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్నారు ఇట్టి విషయాన్ని తెలుసుకొని మైలారపు గిరేష్ మరియు వారి స్నేహితులు నీల వెంకటేష్ ,బొడ్డు గోవర్ధన్, పిట్టల మహేందర్, హరిప్రసాద్, లింగస్వామి,కే బి పి బెస్ట్ బడ్డీస్ ఆధ్వర్యంలో టాయిలెట్ నిర్మించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని సన్మానించి అభినందించారు,ఈ కార్యక్రమంలో కాసుల హరిప్రసాద్, మిద్ద లింగస్వామి, శివలింగం, శివ నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్.. ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 5 నుండి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు.ఇంటర్ పరీక్షలకు 16947 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 32పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.పదవ తరగతి పరీక్షలకు 11912 మంది విద్యార్థులకు గాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు.పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఏలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో , డీఐఈఓ వి.భాను నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.